17వ వసంతంలోకి...
నేటి దినపత్రిక
సూర్య
ఎన్టీఆర్ - కృష్ణా
శనివారం 25 నవంబర్ 2023 పేజీలు 8

# మీ సమస్యలు తెలుసుకునేందుకే వచ్చా



## ప్రాధాన్యత క్రమంలో వాటిన్నిటినీ పరిష్కరిస్తాం

## రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్

**పెడన,మేజర్ న్యూస్ :** సమస్యలను తెలుసుకునేందుకే ప్రజల ఇంటి గడప వద్దకు వచ్చానని, త్వరలో ప్రాధాన్యత క్రమంలో వాటిన్నిటినీ పరిష్కరించనున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ పేర్కొన్నారు. ఈ మేరకు బంటుమిల్లి మండలంలో శుక్రవారం మిగతా 2లో



## సీఎం జగన్‌తోనే..

# సమగ్రాభివృద్ధి

**అవినీతికి తావు లేకుండా పథకాలు అమలు చేశాం**

**టీడీపీ నేతలు లాగా మాయమాటలు చెప్పే అలవాటు మాకు లేదు**

**మాట ఇచ్చామంటే కచ్చితంగా ఎంతైనా కష్టమైన అమలు చేస్తాం**

**తూర్పు వైసీపీ ఇంచార్జీ దేవినేని అవినాష్**

వివరాలు 2లో

## పరాకాష్టకు చేరిన

# లాటరీ అమ్మకాలు



SWARNALAXMI LIO
DrawDate
SWARNALAXMI SERIES Dr No:214
1st Prize Rs.50000/- 859758
2nd Prize Rs.7000/- [illegible]
3rd Prize Rs.3500/-
15938 26182 26700 37625 48285
48884 59560 61341 61720 83231
4th Prize Rs.200/-
0673 1009 1876 4093 5420 5730 6630
6691 8342 8509
5th Prize Rs.100/-
0132 0832 1667 2117 4789 5490 6095
6689 7977 8639
6th Prize Rs.50/-
0033 1695 2877 4613 6139 7949 9082
0081 1699 2879 4759 6382 8103 9092
0148 1743 2884 4847 6412 8148 9157
0191 1795 3231 4946 6497 8324 9334
0314 1912 3427 5066 6615 8334 9537
0424 1933 3514 5158 6739 8412 9576
0464 1959 3585 5213 6873 8561 9611
0485 2018 3625 5282 7188 8641 9696
0516 2091 3648 5429 7229 8695 9740
0524 2103 3761 5496 7247 8727 9957
0552 2107 4159 5709 7301 8758
0608 2108 4289 5718 7392 8817
0765 2154 4392 5850 7501 9033
1153 2794 4418 5856 7511 9061
1253 2810 4592 5880 7660 9071
23/11

**పట్టణవాసికి 2.5 కోట్ల నిషేధిత లాటరీ బహుమతి**

**వేలం వెర్రిగా లాటరీ టికెట్ల కొనుగోళ్లు**

**అధికారులను శాసిస్తున్న లాటరి ఏజెంట్లు..?**

**హవా నడుపుతున్న కంచికచర్ల వ్యాపారులు**

**ప్రశ్నార్థకంగా మిగిలిన అధికారుల చర్యలు..?**

**నందిగామ నవంబర్ 24 మేజర్ న్యూస్ :** నందిగామలో రెండున్నర కోట్ల లాటరీ బాంబు పేలింది.రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దక్షిణాది రాష్ట్రాలలో లాటరి టికెట్లు నిషేధించినప్పటికిని నందిగామ పట్టణంలో లాటరీ టికెట్ల వ్యాపారం బహిరంగంగానే జరుగుతుంది. లైసెన్స్ వ్యాపారానికి మించి విక్రయదారులు వీధి వీధికి తిరిగి విక్రయిస్తుంటారు. ఇంత బహిరంగంగా వ్యాపారం జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులకు తెలియదా..? అనుకుంటే తప్పులో కాలేసినట్టే. పట్టణ జనాభాలో అత్యధికులు రోజువారి కూలీతోనే తమ జీవనాన్ని సాగిస్తూ ఉంటారు. వచ్చిన కూలీ డబ్బులలో సగానికి పైగా లాటరీ టికెట్లను కొని జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ఎవరో ఒకరికి లాటరీ తగిలిందని వేలమంది అత్యాశకు పోయి ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారు. విషయమేమంటే గురువారం నందిగామ పట్టణంలోని పాత బస్టాండ్లో చేతి వృత్తిదారుడుగా జీవనం సాగిస్తున్న లాటరీ విక్రయదారుడు అమ్మిన స్వర్ణలక్ష్మి 859758 అను నెంబరు గల500 సీరీస్ టికెట్లకు రెండున్నర కోట్లు బహుమతి వచ్చినట్టుగా సమాచారం.సదరు విషయం తెలుసుకున్న సంబంధిత అధికారులు మిగతా 2లో...

# పథకాల లబ్ధి జరగాలి



- చిట్టచివరి లబ్ధిదారునికీ పథకాల ఫలాలు అందినప్పుడే వాటి లక్ష్యాలు నెరవేరుతాయి
- అర్హత ఉన్నా ఇంకా లబ్ధి అందకుండా ఉండిపోయిన వారిని గుర్తించి, ఫలాలు అందించేందుకే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర
- వికసిత్ భారత్ సంకల్ప యాత్ర జిల్లా పర్యవేక్షకులు మోనాలిసా దాష్

వివరాలు 7లో

(మొదటిపేజీ తరువాయి)



## మీ సమస్యలు తెలుసుకునేందుకే వచ్చా

ఆయన మల్లంపూడి, చోరంపూడి గ్రామాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి ఇంటింటికి తిరిగి ఇప్పటి వరకు ఈ ప్రభుత్వంలో వారు పొందిన ఆయా పథకాల లబ్ధిని వివరించడంతో పాటు మంత్రి దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సావధానంగా ఆలకించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తన సుదీర్ఘ పాదయాత్రలో ప్రజలందరికీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ వచ్చారని, ప్రజలను ఎల్లపుడూ సంతోషంగా ఉంచేందుకు చెప్పిన దానికంటే సంక్షేమ అభివృద్ధికి ఎక్కువ కృషి చేశారని కొనియాడారు. ఈ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని తెలియజెప్పటమే కాకుండా, ప్రజలకు ఉన్న సమస్యలను తెలుసుకుని వాటిని తక్షణమే పరిష్కరించే దిశగా ప్రతి గడపను సందర్శిస్తున్నామని, ప్రభుత్వం వారికి అన్ని విధాల అండగా ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు. ఈ క్రమంలో మల్లంపూడి గ్రామంలో త్రాగునీటి సమస్యకు తక్షణ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రూ.39.80 లక్షల వ్యయంతో జల జీవన్ మిషన్ పథకం ద్వారా పైపులైన్లు ఏర్పాటు చేసి ఇంటింటికి తాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. ఇందుకు సంబంధించిన పనుల కోసం సంబంధిత అధికారులకు ఇప్పటికీ ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామాలలోని అంతర్గత డ్రైనేజీ, రహదారుల నిర్మాణం, విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు సచివాలయాలకు ప్రభుత్వం కేటాయించిన నిధులను వెచ్చించి పనులను పూర్తి చేస్తామని మంత్రి గ్రామస్థులకు హామి ఇచ్చారు. గతంలో తమకు ఇళ్ల స్థలాలు మంజూరు కాలేదని, ఇల్లు నిర్మించుకునేందుకు ఇళ్ల స్థలాలు కేటాయించవలసిందిగా గ్రామస్తులు కొంత మంది మంత్రిని అభ్యర్థించగా, వారికి ఇళ్ల స్థలాలు కేటాయించేలా సంబంధిత అధికారులను పిలిపించి అందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి ఎంపీపీ వెలివెల చినబాబు, కృత్తివెన్ను మండల జడ్పిటిసి మైలా రత్న కుమారి, ఏఎంసి వైస్ చైర్మన్ పాలడుగు బాబూరావు, ఎంపీటీసీ కనకదుర్గ, మండల పార్టీ కన్వీనర్ ఎం.రాజబాబు, పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### పరాకాష్టకు చేరిన
## లాటరీ అమ్మకాలు




రాత్రికి రాత్రే బేరసారాలు జరిపినట్టు సమాచారం. కంచికచర్లకు చెందిన లాటరీ టికెట్ల బాద్షా ఈ వ్యవహారానికి ఏజెంట్గా ఉండగా గాంధీ సెంటర్లో నాలుగు చక్రాల బండి పై వ్యాపారం నిర్వహించే వ్యక్తికి పాత బస్టాండ్ కి చెందిన చేతివృత్తుదారుడు టికెట్లు అమ్మినట్టు విశ్వసనీయ సమాచారం. మరో విచిత్రకరమైన విషయం ఏమంటే సదరు బహుమతి వచ్చిన టికెట్టుకు ముందు వెనక నెంబర్లను కొనుగోలు చేసిన వ్యక్తులు గురువారం నుండి మద్యం సేవించి మత్తులోకి వెళ్ళగా టికెట్ అమ్మిన వ్యక్తి, కొన్న వ్యక్తి కనపడకుండా పోవడం కోసం మెరుపు. పట్టణంలో భారీ మొత్తంలో లాటరీ బహుమతి తగిలిందన్న సమాచారం తెలుసుకోగానే లాటరీ కొనుగోలుదారులు ఇంట్లోను వస్తువులు అమ్ముకొని,అప్పులు చేసి విపరీతంగా లాటరీ టికెట్లను కొనుగోలు చేసి ఆర్థికంగా నష్ట పోతున్నారు. అధికారుల వివరణతో పాటు మరింత సమాచారం రేపటి సంచికలో.....

# 22సీఎం జగన్‌తోనే.. సమగ్రాభివృద్ధి

**అవినీతికి తావు లేకుండా పథకాలు అమలు చేశాం**

**టీడీపీ నేతలు లాగా మాయమాటలు చెప్పే అలవాటు మాకు లేదు**

**మాట ఇచ్చామంటే కచ్చితంగా ఎంతైనా కష్టమైన అమలు చేస్తాం**

**తూర్పు వైసీపీ ఇంచార్జీ దేవినేని అవినాష్**



**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** రాష్ట్ర సమగ్ర అభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తోనే సాధ్యమని విజయవాడ తూర్పు వైసీపీ ఇంచార్జీ దేవినేని అవినాశ్ అన్నారు. రామలింగేశ్వర నగర్ 15 వ డివిజన్ 68 వార్డు సచివాలయంలో శుక్రవారం సాయంత్రం డిప్యూటి మేయర్ బెల్లం దుర్గ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కు "జగన్ ఎందుకు కావాలని "కార్యక్రమాన్ని నిర్వహించారు. తరువాత గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల బోర్డును అవినాశ్ బెల్లం దుర్గ కలసి ఆవిష్కరించారు. అనంతరం 68 వ సచివాలయం పరిధిలో వైఎస్ఆర్సిపి జెండా ఆవిష్కరించారు. ప్రజలకు బుక్లెట్లను పంపిణీ చేసి ప్రభుత్వం ద్వారా ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సంధర్భంగా దేవినేని అవినాశ్ మాట్లాడుతూ ఎన్నికల్లోని మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలు అన్నిటిని అవినీతికి తావు లేకుండా పథకాలు అమలు చేశామన్నారు. టీడీపీ నేతలు లాగా మాయమాటలు చెప్పే అలవాటు మాకు లేదని, మాట ఇచ్చామంటే కచ్చితంగా ఎంతైనా కష్టమైన అమలు చేస్తామని అన్నారు. రాజకీయాలకు కులమతాలకు అతీతంగా ప్రజా సంక్షేమాన్ని కోరే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరొక సారి ముఖ్య మంత్రి గా చేసుకోవాలని అన్నారు.కులం మతం ప్రాంతం చూడకుండా అభివృధి చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేవినేని అవినాష్ అన్నారు. నాలుగున్నరేళ్లుగా రాష్ట్రంలో ప్రతి ఇంటికీ, ప్రతి పౌరుడికీ ప్రత్యక్షంగా, పరోక్షంగా చేకూర్చిన మేలును వివరిస్తూ రూపొందించిన ప్రతిష్టాత్మక కార్యక్రమం "ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి" ( వై ఏపీ నీడ్స్ జగన్) కార్యక్రమం అని తూర్పు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ దేవినేని అవినాష్ పేర్కొన్నారు. సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిదారుల ఇంటికి వెళ్లి గత ప్రభుత్వ వైఫల్యాలను నాలుగున్నర సంవత్సరంలో జగనన్న ప్రభుత్వం చేకూర్చిన మేలుని అవినాష్ వివరించారు. నాలుగున్నర ఏళ్లలో పరిపాలనా సంస్కరణలు, వినూత్న కార్యక్రమాల ద్వారా దేశమంతా ప్రశంసించేలా మన రాష్ట్రం సాధించిన పురోభివృద్ధిని అందరికీ క్షుణ్ణంగా తెలియజెప్పేలా అలాగే గత తెలుగుదేశం ప్రభుత్వానికి - వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మధ్య వ్యత్యాసాన్ని చాటి చెప్పేందుకు ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమానికి రూపకల్పన చేశారని తెలిపారు.జగనన్న పాలనలో జరిగిన మంచిని ప్రజలకు చెప్పేందుకు.. 2019లో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చిన విషయాన్ని మేనిఫెస్టో చూపిస్తూ వివరించి,మళ్లీ జగనన్నని సీఎంగా చేసుకోవాలని చెప్పే అద్భుతమైన కార్యక్రమమే వై ఏపీ నీడ్స్ జగన్ అని అవినాష్ పేర్కొన్నారు. గతంలో ఈ 15 వ డివిజన్ ను దత్తత తీసుకున్న అని ప్రగల్భాలు పలికిన ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ సవతి ప్రేమ చూపించి అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యం చేసారని విమర్శించారు. కానీ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ డివిజన్ లో 6465 మందికి రూ .21 కోట్ల మేర సంక్షేమ లబ్ది అందించడమే కాకుండా 12 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది అన్నారు.పొద్దున్న లేస్తే ఈనాడు, ఆంధ్రజ్యోతి మిగతా తోక పేపర్లు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మీద విషం చిమ్ముతున్నాయి. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రి గా ఉన్న చంద్రబాబు నాయుడు నాడు ఇవ్వలేని భవిష్యత్తు గ్యారెంటీ ఇప్పుడు ఎలా ఇస్తారు అని ప్రశ్నించారు. మాట ఇచ్చి మోసం చేయడమే చంద్రబాబు గ్యారెంటీ అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో 15 వ డివిజన్ కార్పొరేటర్,డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, డివిజన్ అధ్యక్షుడు వెంకట రెడ్డి, బలరామ్ రెడీ,ఆకుల బాలాజీ, వెంకయ్య నాయుడు, డాక్టర్.రాజు,కళ్యం,రెహమాన్,సత్యనారయణ, వైసీపీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# యాంటీబయోటిక్స్ విచ్చలవిడి వినియోగంతో పెను విపత్తు





**అవగాహన పెంచుకొని.. ఔషధాలను తెలివిగా ఉపయోగించుకోవాలి**

**ప్రపంచ యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ అవగాహన వారోత్సవాల్లో కలెక్టర్ ఎస్.డిల్లీరావు**

**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** వివిధ వ్యాధికారక సూక్ష్మజీవులను సంహరించే యాంటీబయోటిక్స్ ఔషధాలను అవగాహన లేకుండా విచ్చలవిడిగా ఉపయోగించడం వల్ల కలిగే అనర్థాలు పెను విపత్తుకు దారితీస్తాయని.. అందువల్ల అవసరం మేరకు వైద్యుల సూచనలకు అనుగుణంగా మాత్రమే యాంటీబయోటిక్స్‌ను ఉపయోగించుకోవాలని ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. నవంబర్ 18-24 వరకు ప్రపంచ యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ (ఏఎంఆర్) అవగాహన వారోత్సవాల సందర్భంగా శుక్రవారం స్థానిక పాత సర్వజన ఆసుపత్రిలో కలెక్టర్ డిల్లీరావు.. వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి ప్రత్యేక అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బ్యాక్టీరియా, వైరస్, శిలీంధ్రాలు వంటి వ్యాధికారక సూక్ష్మజీవులపై పోరాడే యాంటీబయోటిక్స్ మందుల ఆవిష్కరణ వెనుక శాస్త్రవేత్తల కృషి ఎంతో ఉంటుందని.. అలాంటి మందులను వినియోగించడంలో చేసే తప్పులే కాలక్రమంలో వాటి సామర్థ్యాన్ని తగ్గించేస్తున్నాయని వివరించారు. పది సంవత్సరాల కిందట కనుగొన్న ఔషధం ఇప్పుడు సరిగా పనిచేయడం లేదంటే అందుకు కారణం వాటిని తెలివిగా ఉపయోగించులేకపోవడమేనని పేర్కొన్నారు. వివిధ వ్యాధులు, ఇన్ఫెక్షన్ల నుంచి మనుషులు, జంతువులు, మొక్కలను కాపాడే మందులను విచక్షణా రహితంగా వాడి దుర్వినియోగం చేయడం వల్ల ఆ మందులకు సూక్ష్మక్రిములు లొంగకుండా మొండికేసే నిరోధక సామర్థ్యాన్ని పెంచుకుంటాయని.. ఇలాంటి అనర్థాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించే లక్ష్యంతో ఏటా ప్రపంచ యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ (ఏఎంఆర్) అవగాహన వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యాంటీబయోటిక్స్ బాధ్యతాయుత వినియోగంపై ప్రజలను జాగృతం చేయడంతో పాటు కొత్త చికిత్సా విధానాలు, ఔషధాలపై పరిశోధనలను ప్రోత్సహించడం వంటివి కూడా ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశాలని పేర్కొన్నారు. వైద్యులను సంప్రదించకుండా, మందుల చీటీ లేకుండా మందులు వాడొద్దని.. వైద్యులు సూచించిన మోతాదు ప్రకారమే ఔషధాలు తీసుకోవాలని కలెక్టర్ డిల్లీరావు సూచించారు. కార్యక్రమం సందర్భంగా వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది, నర్సింగ్ విద్యార్థులు.. చేతులను శుభ్రంగా ఉంచుకోండి.. వ్యాధికారక క్రిములకు అడ్డుకట్ట వేయండిబీ భద్రతే నీ జీవితానికి నేస్తం.. అది లేకుంటే జీవితం అస్తవ్యస్తంబీ మితిమీరి మందులు వాడొద్దు.. ఆరోగ్యాన్ని నాశనం చేసుకోవద్దు.. అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులు చేతుల పరిశుభ్రత, ఆరోగ్యకర అలవాట్లపై పాడిన పాటలు, చేసిన నృత్యాలు అలరించాయి. ఈ విద్యార్థులను కలెక్టర్ డిల్లీరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. డి.వెంకటేష్, డీసీహెచ్‌ఎస్ డా. బీసీకే నాయక్, స్టేట్ నోడల్ ఆఫీసర్ డా. మోహన్‌కృష్ణ, డిప్యూటీ డీఎంహెచ్‌వో డా. ఇందుమతి, వైద్య ఆరోగ్య అధికారులు డా. అమృత, డా. నవీన్, డా. మాధవి, డా. మోతీబాబు, డా. సమీర, క్వాలిటీ కంట్రోల్ ప్రతినిధి షీబా తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలు చదవాలి ఉన్నతంగా ఎదగాలి

## బందర్ ఆర్టీవో వాణి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మారుతున్న కాలానుగుణంగా ప్రతి ఒక్క మహిళ చదువుకుని సమాజంలో ఉన్నతంగా ఎదగాలని బందరు ఆర్డీఓ ఎం.వాణి అన్నారు. స్థానిక పరాసుపేట సెంటర్లో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహిస్తున్న ఉచిత బాలికల హాస్టల్‌లో లంకిశెట్టి ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సేవా కార్యక్రమంలో ఆర్డీవో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో వాణి మాట్లాడుతూ మహిళలు ఆత్మస్థైర్యంతో ఉండాలని, చదువుకొని ఎదగాలని అన్నారు. ప్రభుత్వపరంగా మహిళల కోసం అన్ని రకాల సదుపాయాలు అందుబాటులో ఉన్నాయన్నారు. నేటి సమాజ పరిస్థితులు దృష్ట్యా మహిళలు అప్రమత్తంగా ఉండాలని, అపరిచితుల పట్ల జాగ్రత్తగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. మానవత సహాయ సంస్థ తల్లి తండ్రి లేని అనాధ ఆడపిల్లలను అక్కున చేర్చుకుని సొంత నిధులతో వారిని చదివించి యోగక్షేమాలు చూడటం ఆదర్శప్రాయం అని కొనియాడారు. లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ కన్వీనర్, అడ్వకేట్,మానవత సంస్థ గౌరవ సలహాదారులు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ రిటైర్డ్ ఎలక్ట్రికల్ లైన్ మెన్ లంకిశెట్టి దుర్గా వెంకట సాయి ప్రసాద్ నిర్మల కుమారిల కుమార్తె ప్రవీణ 13వ జయంతి పురస్కరించుకొని 10 వేల రూపాయల విలువగల బియ్యం, వంట సామాన్లు, నూతన వస్త్రాలను అందించడం జరిగిందని తెలియజేశారు. మానవతా సహాయ సంస్థ ఇతర సంస్థలకు ఆదర్శప్రాయం అని బాలాజీ అన్నారు. దాతృత్వం కలిగిన మచిలీపట్నంలో పెద్దలు ఒకే వేదిక పైకి వచ్చి హాస్టల్ నిర్వహణకు సహకరించడం అభినందనీయమని బాలాజీ అన్నారు. స్టార్ కాలేజీ ఫౌండర్ డైరెక్టర్ శ్రీరామ్ మాట్లాడుతూ విద్యార్థులకు కావలసిన విద్యాపరమైన సహాయాన్ని అందిస్తానని తెలియజేశారు. మానవతా సంస్థ అధ్యక్షులు సాయి ప్రసాద్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు సహాయం, రక్తదాన శిబిరాలు, పేదవాళ్ళకి చేయుతే తమ సంస్థ ముఖ్య ఉద్దేశం అని తెలియజేశారు. ప్రభుత్వ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ తలసిల దామోదర్‌రావు వంటి మహోన్నతమైన వ్యక్తులు ప్రోత్సాహంతో, ఆర్థిక సహకారంతో మచిలీపట్నంలో ఉచితంగా మహిళల హాస్టల్ నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాగిత శంకర సాంబశివ రావు విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు కార్పొరేటర్ వాణి, 15వ వార్డు మాజీ కౌన్సిలర్ లంకిశెట్టి వనజ మానవతా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఉల్లి రంగారావు, సంస్థ సభ్యులు, లంకిశెట్టి నాగ రామకృష్ణ, న్యాయవాదులు కమ్మిలి విజయకుమార్,సువర్ణ రాజు, మానవత సంస్థ జిల్లా కార్యవర్గ సభ్యుడు ముదిగొండ శాస్త్రి,రిటైర్డ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# తుది ఓటర్ల జాబితాను రూపొందించేందుకు చర్యలు



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** ఓట్లర నుండి అందిన అభ్యంతరాలు, ఫిర్యాదులను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిష్కరించడం ద్వారా దోషరహిత తుది ఓటర్ల జాబితాను రూపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీ రావు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాకు వివరించారు.




సంక్షిప్త ఓటర్ల జాబితా పై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా నగరంలోని ఆయన ప్రధాన కార్యాలయం నుండి శుక్రవారం జిల్లా కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఓటర్ నమోదుపై ప్రజల నుండి స్వీకరించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల ప్రస్తుత స్థితి, ముఖ్యంగా 30 రోజులకు పైగా పెండింగ్‌లో ఉన్న ఫారమ్‌లు, ఎస్ఎస్ఆర్– 2024 సమయంలో స్వీకరించిన ఫారమ్‌లు, అనోమలిస్ పెండింగ్, ముసాయిదా జాబితాపై ఓట్ల చేర్పులు, తొలగింపులు, సవరణలు, పెండింగ్, రాజకీయ పార్టీల ఫిర్యాదులు, ఈరోల్‌పై నివేధికలు, ఎపిక్ కార్డుల జనరేషన్ పంపిణీ, పీఎస్ఈలు, డీఎస్ఈలు, తదితర అంశాలపై జిల్లాల కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని కాన్ఫరెన్స్ ద్వారా ముఖేష్ కుమార్ మీనా సూచించారు.

నగరంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలోని వీడియోకాన్ఫరెన్స్ హాల్ నుండి కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రతివారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సంక్షిప్త సవరణ, తుది ఓటర్ల జాబితా రూపొందించడం పై సమావేశాలు నిర్వహిస్తూ అభ్యంతరాలు, క్లైయిమ్స్ పరిష్కరిస్తున్నామన్నారు. నేటి వరకు ఓటర్ల జాబితాపై చేపట్టిన ప్రక్రియలను వివరిస్తూ అక్టోబర్ 27 తేదీన ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేసిన నాటి నుండి నేటి వరకు జిల్లాలోని ఏడు నియోజకవర్గాల నుండి ఫారం 6,7,8 దరఖాస్తులను స్వీకరిస్తున్నామన్నారు. ఇప్పటివరకు ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ ద్వారా 71,827 దరఖాస్తులు రాగా వాటిని క్షేత్రస్థాయిలో విచారించి అంగీకరించిన 27,933 దరఖాస్తులను ఈరోల్ లో అప్డేట్ చేశామని, ఇంకనూ పెండింగ్‌లో ఉన్న 36,285 ధరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పెండెన్సీ ఎక్కువగా ఉన్న జగ్గయ్యపేట, తిరువూరు, మైలవరం, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గాలలోని బిఎల్‌వోలు, ఏఇఆర్‌వోలు, ఇఆర్‌వోలతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామన్నారు. ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేసిన నాటి నుండి నేటి వరకు నమోదు అయిన ఫారం 6 సంబంధించి 12,569 దరఖాస్తులు రాగా, ఇంకనూ పెండింగ్‌లో ఉన్న 7,853, ధరఖాస్తులను పరిష్కరిస్తున్నామని, ముఖ్యంగా 30 రోజులకు పైగా పెండెన్సీలో ఉన్న వాటి పై దృష్టి పెట్టామన్నారు. ఫారం 7కు సంబంధించి 21,675 దరఖాస్తులు రాగా వాటిలో పెండింగ్‌లో ఉన్న 10,208 ధరఖాస్తులను, ఫారం 8 లో 37,569 దరఖాస్తులు రాగా వాటిలో పెండింగ్‌లో ఉన్న 18,210 దరఖాస్తులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుని ఈరోల్ లో అప్డేట్ చేస్తున్నామన్నారు. ప్రతి దరఖాస్తును బిఎల్ఓ లు, ఏఈఆర్వో లు,ఈఆర్వోలు క్షేత్రస్థాయిలో పరిశీలించి విచారణ చేస్తున్నారని అన్నారు. జిల్లాలో 18 నుండి 19 సంవత్సరాలు నిండిన యువతను ఓటర్లగా నమోదు చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్నికల సంబంధించి వివిధ కార్యకలాపాలను పర్యవేక్షించేందుకు వీలుగా నోడల్ అధికారుల నియామకం పూర్తి చేశామని కలెక్టర్ ఢిల్లీ రావు ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాకు వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ డా. పి. సంపత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండర్క్, డిఆర్‌వో ఎస్.వి. నాగేశ్వరరావు, నియోజకవర్గ ఇఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ సిహెచ్ దుర్గాప్రసాద్, ఉన్నారు.

## క్రాంప్టన్ నుంచి డెకో బాటెన్ లైటింగ్ సొల్యూషన్స్




**విజయవాడ మేజర్ న్యూస్ :** వైవిధ్యభరితమైన లైటింగ్ నైపుణ్యాన్ని అందిస్తూ, భారతదేశంలో తన వారసత్వాన్ని కొనసాగిస్తున్న బ్రాండ్, క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్, తన తాజా ఆవిష్కరణ డెకో బాటెన్ లైట్లను ప్రవేశపెట్టింది. కొత్త క్రాంప్టన్ డెకో బాటెన్ లైట్స్ 'ఫ్యాన్సీ లైటింగ్'ను అందించడంలో భాగంగా, ఇంటి అలంకరణకు ప్రాధా న్యతనిచ్చే వాతావరణాన్ని సృష్టించే స్టైల్, డిజైన్, అత్యుత్తమ కార్యాచరణతో నివాస స్థలానికి చక్కని మెరుగులు దిద్దడానికి సెట్ చేయబడ్డాయి. కంపెనీ కొత్తగా ప్రారంభించిన లివింగ్ స్పేస్ లైటింగ్ ఉత్పత్తి గురించి క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ అండ్ బిజినెస్ హెడ్ లైటింగ్ షాలీన్ నాయక్ మాట్లాడుతూ, ఈ కొత్త ఆవిష్కరణ విభిన్న క్షణాలకు తగిన లైటింగ్‌ను అందించడానికి సిద్ధంగా ఉందని అన్నారు.

## రేపే సామాజిక కార్తీక వన సమారాధన

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఈ నెల 26 వ తేది ఆదివారం కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని సామాజిక కార్తీక వన సమారాధన, అవనిగడ్డ నియోజకవర్గ జనసేన, టీడీపీ పార్టీల ఆత్మీయ సమావేశం, ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు మత్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గంలో ఉన్న తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, తెలుగు మహిళలు, వీర మహిళలు, ఇరు పార్టీల కార్యకర్తలు, సానుభూతి పరులు, నియోజకవర్గంలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు ఇదే ఆహ్వానంగా భావించి వన సమారాధన, ఆత్మీయ సమావేశానికి హాజరు కావలని కోరారు. మోపిదేవి వార్పు బిసి హాస్టల్ ఎదురుగా ఉన్న రోడ్డులోని మామిడి తోటలో ఈ కార్యక్రమంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

## అపస్మారక స్థితిలో వృద్ధుడు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అవనిగడ్డ 4 వ వార్డులోని గొట్టం మిల్లు సమీపంలో ఒక వృద్ధుడు అపస్మారక స్థితిలో పడిపోయి ఉండటాన్ని గమనించిన స్థానికులు శుక్రవారం 108 సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే అంబులెన్స్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వృద్ధుడు ఎవరో తెలియకపోవడంతో గుర్తుపట్టిన వారు 9100739184 నెంబర్‌కు ఫోన్ చేసి తెలియచేయాలన్నారు.


# NANDIGAMA MUNICIPALITY

**'e' Procurement Tender Notice Roc No: 803/2023/E1, Dt: 24.11.2023.**

| Sl.No | Name of the Work | Grant | Estimate Amount (in Lakhs) | Opening date | Closing date |
|---|---|---|---|---|---|
| 1 | Providing 5 (five) water tankers in Nandigama Municipality under MPLADS Funds for the year 2023-24 | MPLADS | 12,50,000/- | 25.11.2023 | 28.11.2023 |
| 2 | Renovation of New Munneru water supply source and Providing new bore wells, HDPE pipe line, electrical cable, pump house, motors, electrical boards and water supply specials in 7th ward in Nandigama Municipality | General Funds | 36,00,000/- | 25.11.2023 | 28.11.2023 |
| TOTAL | | | Rs.48,50,000 | | |

**Note:**
All rights are reserved to the Commissioner to cancel or Reject the tenders without any reasons (As per G.O.Ms No.94, Dt.01.07.2003 I & CAD) Further details can be seen @ 'e' procurement market place @ www.tender.apeprocurement.gov.in

Contact No: **9490781856, 8341509213**

Commissioner
Nandigama Municipality




## ప్రతి ఒక్కరూ క్షమ గుణాన్ని కలిగి ఉండాలి

**గన్నవరం, నవంబర్ 24, మేజర్ న్యూస్ :** గన్నవరం స్థానిక చింతలపేట వద్ద గల చర్చ్ ఆఫ్ ది లివింగ్ గాడ్ మినిస్ట్రీస్ మందిరంలో శుక్రవారం రాత్రి ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా గుంటూరు పట్టణానికి చెందిన బిషప్.బి.జాకబ్ హాజరై ప్రసంగించారు. ఏసుక్రీస్తు ఎప్పుడూ ప్రేమను, కరుణను, క్షమను కలిగి ఉండాలని బోధించారని తెలిపారు. ప్రతి ఒక్కరూ క్షమాగుణంతో సర్వ ప్రాణులను ప్రేమిస్తే యావత్ ప్రపంచం సుఖశాంతులతో ఉంటుందని ఆయన వాక్యోపదేశం చేశారు. అదే విధంగా దేవుని సేవలో అంతర్జాతీయ స్థాయిలో బలంగా వాడబడుతున్న స్థానిక పాస్టర్ ఎన్. జోసెఫ్ రాజు ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.అనంతరం పాస్టర్ జాన్సన్ వాక్య సందేశం అందిస్తూ ప్రేమ, సామరస్య సందేశాన్ని వ్యాప్తి చేసేందుకు ఏసుక్రీస్తు ఈ లోకానికి వచ్చారని అన్నారు.దేవుడిని తెలుసుకోవడం ఏ మనిషి అయినా తనకు తానుగా ఏర్పరచుకోవాల్సిన అత్యున్నత లక్ష్యం అని అన్నారు.యేసుక్రీస్తు మార్గంలో నడవడం చాలా కష్టంగా అనిపించవచ్చు, కానీ చివరికి అది మనల్ని అన్నిటికి మంచిగా నడిపిస్తుంది కాబట్టి అది మనల్ని సంతోషపరుస్తుంది. లోక ఆశలకు ఆకర్షితులవుతున్న నేటి యువత ఏసుక్రీస్తు బోధనలను పాటిస్తే జీవిత సత్యాన్ని తిరిగి తీసుకురాగలరనే సందేశాన్ని అందించారు. తర్వాత క్రిస్టమస్ కేక్ ను కట్ చేసి సంఘస్తులకు అందించారు. అంతకుముందు ఏర్పాటు చేసిన పాటలు ఇతర సంస్కృత కార్యక్రమాలు అక్కడి వారిని అలరించాయి. ఈ వేడుకల్లో సంఘ కాపరి పాస్టర్ ఎన్. జోసెఫ్ రాజు, సంఘ పెద్దలు విక్టర్ బాబు, పులి శ్రీనివాస్, అశోక్ రాజ్, విష్ణు యూత్ సభ్యులు శశి, బెన్ని, రాజేష్ ఇతర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఆముదాలపల్లిలో పల్లెకు పాదాం




**గన్నవరం, నవంబర్ 24, మేజర్ న్యూస్ :** ఉంగుటూరు మండలం ఆముదాలపల్లి గ్రామ సచివాలయంలో పల్లెకు పోదాం కార్యక్రమం ఘనంగా నిర్వహించడమైనది. ఈ సందర్భంగా ఎం.పి.డి.ఓ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నవరత్నాలు పథకాలు ద్వారా గ్రామసచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు ఆర్థికంగా ఎదుగుదలకు, సమయ పాలనలో ఎంతో ఉపయోగ పడుతుంది అని, సంక్షేమం, అభివృద్ధి పనులు ఎప్పటికప్పుడు డిస్ప్లే బోర్డులు ద్వారా తెలియ చేయట జరుగుతుందని తెల్పినారు. గత 4సం నుండి ఆముదాలపల్లి గ్రామ సచివాలయంలో ప్రజలకు ప్రత్యక్ష నగదు బదలీ పథకాలు వై ఎస్ ఆర్ ఫించను కానుక, జగనన్న అమ్మఒడి, వై ఎస్ ఆర్ చేయూత,జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, రైతు భరోసా, రైతులకు ఉచిత పంట భీమా రైతులకు సున్నా వడ్డీ, కాపు నేతం, ఆరోగ్య శ్రీ, వాహన మిత్ర, వై ఎస్ ఆర్ నేతన్న నేస్తం, జగనన్న చేదోడు,జగనన్న తోడు వడ్డీ,) రూ.13, 84,91,641 (పదమూడు కోట్ల ఎనబై నాలుగు లక్షల తొబ్బై ఒకటి వేల ఆరు వందల నలబై ఒక రూపాయలు) వివిధ ప్రభుత్వం పథకాల ద్వారా లబ్దిదారులు బ్యాంకు ఖాతాకు జమ చేయడం జరిగినది అని, పరోక్ష ప్రయో జనాలు (ఇల్లు స్థలాలు, జగనన్న విద్యా కానుక, నగదు బదలీ పథకాలు, జగనన్న తోడు, జగనన్న గోరుముద్ద, వై ఎస్ ఆర్ సంపూర్ణ పోషణ్ ఆర్థ, కంటి వెలుగు...) ద్వారా రూ.6,17,55,274 (ఆరు కోట్ల పదిహేడు లక్షల యాభై ఐదు వేల రెండు వందల డెబ్భై నాలుగు రూపాయలు ) మొత్తము వెరశి రూ.20,02,46,915 లబ్ది అందినట్లు 100 % అర్హత కలిగిన ప్రతి లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలు అందించడం జరుగుతుందని తెలియజేశారు.

# తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి

### గన్నవరం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి యార్లగడ్డ వెంకట్రావు



**గన్నవరం, నవంబర్ 24, మేజర్ న్యూస్ :** ఉంగుటూరు మండలం వెన్నుతల, నాగవరప్పాడు, తుట్టగుంట, ఎలుకపాడు, గ్రామాల కమిటీలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. అనంతరం వెల్దిపాడు గ్రామంలో బాబు ష్యూరిటీ -భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షుడు అరుమాళ్ళ వెంకట కృష్ణా రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా గన్నవరం నియజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి యార్లగడ్డ వెంకట్రావు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా చంద్రబాబు నాయుడు తీసుకువచ్చిన మేనిఫెస్టోలోని విషయాలను ప్రజలకు తెలపాలని యార్లగడ్డ వెంకట్రావు కోరారు. అనంతరం గ్రామాల్లో వీధుల గుండా, ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచుతూ తెలుగుదేశం పార్టీ ఏర్పడిన వెంటనే వారి కుటుంబాలకు సూపర్ సిక్స్ పథకాలు ద్వారా ప్రయోజనాలను బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ బాండ్లలో వారికి వచ్చే ఆర్థిక ప్రయోజనాలు నమోదు చేసి ఆ బాండ్ ను కుటుంబ పెద్దకి అందజేయడం జరిగింది. ఈ ప్రయోజనాలు తెలుగుదేశం పార్టీ ఏర్పడిన జూన్ నెల నుండి అమలవుతాయి.

అనంతరం ప్రజా వేదికలో పాల్గొని నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం బాగుంటుంది అని అన్నారు. రానున్న 2024లో ఎమ్మెల్యే గా గెలిచి ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువస్తాని ప్రజలతో అన్నారు. వైకాపా పార్టీని వీడి యార్లగడ్డ సమక్షంలో టీడీపీలోకి చేరిన మాజీ సొసైటీ వెల్దిపాడు అధ్యక్షులు నెక్కలపుడి వేంకట రాజా మన్నార్, తుట్టగుంట మాజీ వైసీపీ గ్రామ కన్వీనర్ చలివిడి సితారెడ్డి, రామి రెడ్డి, ఉంగుటూరు మాజీ కేడీసీసీ అధ్యక్షులు చలివిడి నాగేంద్ర రెడ్డి, ఉన్నారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ముల్పూరి సాయి కళ్యాణి, మండల మహిళా అధ్యక్షురాలు మండవ రమ్య, బొమ్మరెడ్డి సీతారామిరెడ్డి, వెన్నుతుల గ్రామ అధ్యక్షులు వెంకటేశ్వరరావు గ్రామ నాయకులు నాగవరప్పుడు వెంకయ్య, వెల్దిపాడు గ్రామ అధ్యక్షులు పరిటాల విష్ణు, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు పాతూరి రాజ్ కుమార్, షణ్ముక్, కొలుసు రవీంద్ర, ఆరికట్ల రవి తదితరులు పాల్గొన్నారు.

# వేలేరుకు చెందిన దీపా దైవ కృపకు సీనియర్ సివిల్ జడ్జిగా పదోన్నతి



**హనుమాన్ జంక్షన్, నవంబర్ 24, మేజర్ న్యూస్ :** బాపులపాడు మండలం వేలేరు గ్రామానికి చెందిన కొడాలి సత్య ప్రభాకర్ కుమార్తె దీప దైవ కృపకు సీనియర్ జడ్జిగా పదోన్నతి లభించింది. ఆమె కాకినాడ జిల్లా పెద్దాపురం కోర్టులో సీనియర్ సివిల్ జడ్జిగా బాధ్యతలు స్వీకరించనున్నారు. తూర్పు గోదావరి జిల్లా ఆలమూరు సివిల్ కోర్టులో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా ఇప్పటివరకు బాధ్యతలు నిర్వహించారు. వేలేరు గ్రామానికి చెందిన దీప దైవ కృప ప్రాథమిక విద్య వేలేరు ఎలిమెంటరీ పాఠశాలలోను, 10 వ తరగతి వరకు హనుమాన్ జంక్షన్ ఐ సి ఎం స్కూల్లో చదువుకున్నారు. ఇంటిర్మీడియట్ హనుమాన్ జంక్షన్ జె ఎం జె మహిళా కళాశాలలో చదువుకున్నారు. ఏలూరు సి ఆర్ రెడ్డి మహిళ కళాశాలలో డిగ్రీ పూర్తి చేశారు. విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సిటీలో న్యాయ శాస్త్రం పూర్తి చేశారు. మొట్టమొదటి సారిగా పాలకొల్లు, కొత్తపేట, భీమడోలు, విజయనగరం తదితర చోట్ల బాధ్యతలు స్వీకరించారు. సీనియర్ సివిల్ జడ్జిగా బాధ్యతలు చేపట్టనున్న దీపా దైవ కృప మహిళలు, గృహహింస అనే అంశంపై పి హెచ్ డి చేసి ఆంధ్ర యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పొందారు. సీనియర్ సివిల్ జడ్జిగా పదవీ బాధ్యతలు చేపట్టనున్న దీప దైవ కృప కు పలువురు అభినందనలు తెలియజేశారు.

# మహాత్ముడికి ఆంతరంగికుడు భోగరాజు పట్టాభి

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** తెలుగు జాతిలో జన్మించిన అసాధారణ ప్రజ్ఞ నిధి భారత స్వాతంత్ర ఉద్యమంలో ప్రధాన పాత్ర దారి మహాత్ముడికి ఆంతరంగికుడు పలు సంస్థల స్థాపకుడు డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య అని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. గాంధీక్షేత్రంలో పట్టాభి 143 వ జయంతిని పురస్కరించుకుని పట్టాభి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించి మాట్లాడారు. నేడు తెలుగు జాతి పట్టాభిని మరచిపోవడం దురదృష్టకరమైన అంశం అని పట్టాభి వ్యవస్థాపించిన ఒక మహ సంస్థ ఆంధ్రా బ్యాంక్ ఆయన దూరదృష్టికి తార్కాణంగా నిలిచిన ఒక మహా సంకల్పం అని చెప్పవచ్చున్నారు. లక్ష రూపాయల మూలధనంతో 1923 లో ఆయన మచిలీపట్నంలో స్థాపించిన ఆంధ్రా బ్యాంక్ మహా వృక్షమై పెరిగి శాఖోపశాఖలతో దేశమంతా 25 రాష్ట్రాల్లో 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో 2,885 శాఖలతో పాటుగా దుబాయ్, న్యూజెర్సీలలో కూడా బ్యాంచ్‌లను విస్తరింపచేసిందన్నారు. తెలుగు వారి దురదృష్టం కొద్ది 2019 లో కేంద్ర ప్రభుత్వం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఆంధ్రా బ్యాంక్ని విలీనం చేసి తెలుగు జాతి అస్తిత్వ చిహ్నాన్ని నామరూపం లేకుండా చేసిందని, ఈ బ్యాంక్ సజీవంగా ఉండి ఉంటే డిసెంబర్ 28 న శత జయంతి ఉత్సవాలను ఘణంగా జరుపుకునేవాళ్ళం అన్నారు. జాతి పేరిట ఏర్పడిన ఆంధ్రా బ్యాంక్ కనుమరుగవుతుంటే మన నాయకులు పోరాడి నిలవలేకపోయారని రాష్ట్ర ప్రభుత్వం కానీ, పార్లమెంట్ సభ్యులు కానీ స్పందించలేదన్నారు. నేషనల్ బ్యాంక్, మహారాష్ట్ర బ్యాంక్ లాంటి వాటి జోలికి ప్రభుత్వం ఇలా వెళ్ళే ధైర్యం చేయగలదా... వెళ్ళి ఉంటే ఆ ప్రజలు సహించగలిగే వారా అని తెలుగు జాతి చరిత్రలో ఆంధ్రా బ్యాంక్ ని కోల్పోవడం ఒక విషాదకరమైన సంఘటనగా నిలుస్తుందన్నారు. మచిలీపట్నంలో పట్టాభి స్మారక కేంద్రం నిర్మాణానికి యూనియన్ బ్యాంక్ 40 కోట్లు మంజూరు చేసే మచిలీపట్నం పురపాలక సంఘం నిర్మాణానికి అనుమతులు ఇవ్వకపోవడం మరో బాధాకరమైన విషయం అని తెలుగు జాతిలో పుట్టిన మహనీయులకు మనము ఇచ్చే గౌరవం ఇదేనా అని మండలి ప్రశ్నించారు. పట్టాభి అంతటి జాతీయ నాయకుడిని దేశ స్థాయిలో చాటుకోలేకపోయామని బుద్ధప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్య ఉద్యమానికి సంబంధించి ఎన్నో కార్యక్రమాలకు రూపకర్త ఆయనే అని కానీ భారత అమృతోత్సవాల్లో ఆయనను కనీసం తలచుకునేలా చేయలేకపోయామని మండలి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్.పి.టి.సి కొల్లూరి వెంకటేశ్వర రావు, బచ్చు రఘునాథ ప్రసాద్, ఘంటశాల రాజామోహన్‌రావు(కన్నయ్య), రేపల్లె మాధవరావు, యలవర్తి చిన్న, బర్మా శ్రీనివాసరావు, అయ్యప్పలతో పాటు పలువురు పాల్గొన్నారు.



# సింహాద్రి రమేష్ బాబు అన్నీ అబూత కల్పనలే...



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి నేటి వరకు అదిగో వేస్తున్నాం, ఇదిగో వేస్తున్నాం అంటూ అవనిగడ్డ – కోడూరు రహదారి గురించి శాసనసభ్యులు సింహాద్రి రమేష్‌బాబు అబూత కల్పనలు సృష్టిస్తున్నారే తప్ప త్వరగా రోడ్డు నిర్మాణం పూర్తి చేసి ప్రజల సమస్యలను పరిష్కరిద్దాం అనే ఆలోచన సింహాద్రి రమేష్‌బాబుకు లేదని తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు అన్నారు. శుక్రవారం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజ కవర్గంలో అద్వానంగా ఉన్న రోడ్డు పరిస్థితుల గురించి ప్రభుత్వంపై మండిప డ్డారు. 2 రోజుల క్రితం మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు కోడూరులో కార్య క్రమానికి వెలుతూ రోడ్డుపై ప్రయాణించలేక వీడియో తీసి రాష్ట్ర ముఖ్య మంత్రికి చూపించారంటే నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చన్నారు. ఒక్క పర్యాయం కారులో కోడూరు రోడ్డుపై ప్రయాణిస్తేనే అంత ఇబ్బంది పడిన ప్రజాప్రతినిధులు ప్రతినిత్యం ఆ రోడ్డుపై ప్రయాణిస్తున్న ప్రజలు ఎంతగా ఇబ్బంది పడుతున్నారో ఆలోచించాలన్నారు. 3 సంవత్సరాల క్రితం మంత్రి పెద్దిరెడ్డి నియోజకవర్గానికి వచ్చిన సమయంలో వారం రోజుల్లో రోడ్డు నిర్మిస్తామని చెప్పడం, గత సంవత్సరం అక్టోబర్ 20 వ తేదిన సాక్షాత్తు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అవనిగడ్డ బహిరంగ సభలో ఇదే రోడ్డు కోసం 35 కోట్లు మంజూరు చేస్తున్నామని ప్రకటించారని, ఏ ఒక్కటి ఆచరణకు మాత్రం నోచుకోలేదన్నారు. జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత నియోజకవర్గ అభివృద్ధి 20 సంవత్సరాల వెనక్కి వెళ్ళిందని, అవనిగడ్డ కోడూరు రహదారిపై సింహాద్రి పలు మార్లు తిరుగుతన్నారు కానీ సిగ్గు అనిపించడం లేదా అని అన్నారు. ఎం.పి బాలశౌరి నియోజకవర్గంలోని అన్ని రోడ్లు విడియో తీసి ముఖ్యమంత్రికి చూపించాలని కోరారు. ఈ విడియోలు చూసి మన ప్రభుత్వంలో రోడ్ల పరిస్థితి ఇంత ఘోరంగా తయారు అయ్యిందని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, ఎం.ఎల్.ఎ సింహాద్రులు సిగ్గుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో బచ్చురఘునాధ ప్రసాద్, చెన్ను గాంధీ, మండలి రాంమోహన్‌రావు, బడే సుబ్బారావు, పులిగడ్డ నాంచారయ్య, యలవర్తి చిన్న, సత్యం బాబు, విజయ్, తండు గంగాధర్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ముందస్తు భద్రత సమన్వయ సమావేశం



**గన్నవరం , నవంబర్ 24, మేజర్ న్యూస్ :** శుక్రవారం మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ కుమార్తె ప్రియాంక గాంధీ రాక సందర్భంగా శుక్రవారం సాయంత్రం గన్నవరం విమానాశ్రయం లో వివిధ శాఖల అధికారులతో ముందస్తు భద్రత సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు పోలీసు అధికారి ఎస్ వి డి ప్రసాద్, ఐ ఎస్ డబ్ల్యూ డి ఎస్ పి కే రాంబాబు, సిఆర్పిఎఫ్ ఏసి రూపేంద్ర సింగ్, సి ఏ ఎస్ ఓ డి ఎస్ పి కె.వి. రత్నం, విమానాశ్రయం డైరెక్టర్ ఎమ్ఎల్ కె రెడ్డి, ఎస్పీఎఫ్ ఏసి ఎం కే వి ఎన్ గుప్తా, తహసిల్దారు సిహెచ్ నరసింహారావు, అగ్నిమాపక అధికారి జాన్ అహ్మద్, ఆహార భద్రత అధికారి డాక్టర్ గోపాలకృష్ణ తదితర అధికారులు పాల్గొన్నారు.

# 27, 28న జరుగు మహాధర్నాను జయప్రదం చేయండి





**కంచికచర్ల నవంబర్ 24 మేజర్ న్యూస్ :** ఈనెల 27 28 తేదీలలో విజయ వాడలో జరిగే మహా పడావు ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు వారు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌలు రైతుల సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 సంవత్సరాల కాలంలో ప్రభుత్వ విధానాల వల్ల వ్యవసాయం నిర్వీర్యం అయిపోయింది అన్నారు దీని వలన రైతులు కుదేలై ఆత్మహత్యలు పెరిగాయని అన్నారు. ప్రభుత్వ రంగాన్ని అమ్మి వేస్తున్నారని, కార్మిక చట్టాల్ని పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చి కార్మికుల పొట్టకొడుతున్నారన్నారు. దేశంలో ఉన్న పెట్టుబడిదారులకు లక్షల కోట్లు రాయితీలుస్తూ పేద ప్రజల మీద భారాల వేస్తుందని, ఉపాధి హామీ పథకాన్ని, అటవీ హక్కుల చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందని దుయ్యబట్టారు. విద్యుత్ చట్టం తెచ్చి ఉచిత విద్యుత్తును ఎత్తివేసి రైతులపై,వినియోగదారుల మీద భారాల వేస్తుందని అన్నారు. ఉపాధిహామీ చట్టం అనేక పోరాటాలు, త్యాగాలు పలితంగా సాధించుకున్నామన్నారు. 2004 లో పార్లమెంట్ లో 62 వామపక్ష పార్లమెంట్ సభ్యులు మద్దతు తీసుకున్న అప్పటి యుపిఎ ప్రభుత్వం మంత్రి పదవులు ఇస్తామని చెప్పారు.జాతీయ ఉపాధి హామీ చట్టం, అటవీ హక్కుల చట్టం, సమాచారం హక్కుల చట్టాన్ని సాధించడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం యన్టీఆర్ జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్ మాట్లాడుతూ వ్యవసాయకార్మికులకు పని గ్యారంటీ చట్టం ఉండాలని వత్తిడి కారణంగా 2005-2006 లో ఉపాధి హామి చట్టం వచ్చిందని తెలిపా రు. నాడు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాన్ని నేడు నరేంద్ర మోడీ ప్రభు త్వం పూర్తిగా నిర్వీర్యం చేస్తుందని అగ్రహం వ్యక్తం చేశారు. వంద రోజులు పని, రూ.100 కూలీతో ప్రారంభమైన ఈచట్టం నేడు దేశ అర్దిక వ్యవస్థలో పెనుమార్పులు సాదించందని తెలిపారు అటువంటి చట్టాన్ని మరింతగా విస్తరించి ప్రజలు కోనుగోలు శక్తి పెరగటానికి గ్రామీణ ఉపాధి హామీ చట్టా న్ని పట్టణాలకు కూడా విస్తరించేందుకు ప్రయత్నం చేయవలసింది పోయి పట్టిపట్టినట్లు వ్యవహరిస్తుందన్నారు.ఏడాదికి 200 రోజుల పనిదినాలు 600 కూలి ఇవ్వాలని,అనేక మంది అర్దిక వేత్తలు కోరుతున్నట్లు తెలిపారు. కేంద్ర బడ్జెట్లో రూ.2 లక్షల 60 వేల కోట్లు కేటాయిస్తే మంద గమనంలో ఉన్న ఆర్థిక వ్యవస్థ మెరుగు పడుతుందని మేధావులు చెప్తున్నా రన్నారు.ఇలాంటి విషయాలు.పాలకవర్గాలకు చెవి కెక్కడం లేదని తెలిపారు. మోడీ ప్రభుత్వం ఉపాధి హామీకి క్రమంగా నిధులు తగ్గిస్తూ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు పూనుకుంటున్నదని మోడీ తిరిగి అధికారంలోకి వస్తే ఇలాంటి చట్టాలు కనుమరు గయ్యే ప్రమాదంఉందన్నారు.వ్యవసాయరంగంలో పని దినాలు క్రమంగా కుదిరించ బడుతున్నాయని తెలిపారు. ప్రకృతిలో వస్తున్న మార్పుల కారణంగా పనులు లేక గ్రామీణ పేదలు పట్టణాలకు పెద్ద సంఖ్యలో వలసలు పోతున్నట్లు తెలిపారు. కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో ఈ పాటికే పట్టణాల్లో ఉపాధి హామీ పథకం ప్రారంభించి నట్లు తెలిపారు. మన రాష్ట్రంలోనూ పట్టణాల్లో ఉపాధి పథకం ప్రారంబించాలని బడ్జెట్ నిదులు పెంచాలని అన్ని రకాలు ఎల వెన్నులు ప్రమాదబీమా సౌకర్యం కల్పించాలని చట్టాన్ని పగడ్బాం దిగా అమలు చేయాలని డిమాండు చేసారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా నవంబర్ 27,28 తేదీల్లో విజయవాడలో జరుగు మహా ధర్నాలో వ్యవసాయ కార్మికులు, రైతులు,కార్మికులు, పెద్ద ఎత్తున పాల్గొని మహా ధర్నాను జయ ప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కంచికచర్ల మండల కార్యదర్శి బెజ్జం భూషణం పంచాయతీ కార్మికులు సుధాకర్, కుమారి, అన్నమయ్య, దుర్గ తదితరులు పాల్గొన్నారు.



## ప్రవీణను సన్మానించిన న్యాయవాదులు

**నందిగామ, నవంబర్ 24, మేజర్ న్యూస్:**ఎస్సీ సంక్షేమం సాధికారిత, మహిళా సంక్షేమం ఫిర్యాదుల కమిటీ సభ్యురాలుగా నియమించిన కురగం టి ప్రవీణని ఘనంగా న్యాయవాదులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి కాట్రా సత్యనారాయణ, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ కార్యదర్శి హనుమంతరావు, నందిగామ లీగల్ సెల్ ఉపాధ్యక్షులు కొనకంచి శ్రీనివాసరావు బార్ సెక్రెటరీ పీ ప్రకాష్, సీనియర్ న్యాయవాదులు, చావలి సాంబశివరావు గంటా నాగేశ్వరావు, న్యాయవాదులు పాల్గొన్నారు నందిగామ ఒకటో వార్డు ఇంచార్జ్ ఇంటిమాల ఆనంద్ పాల్గొన్నారు.

## మచిలీపట్నంలో ఘనంగా భోగరాజు పట్టాభి శతజయంతి ఉత్సవాలు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ఆంధ్రాబ్యాంక్ వ్యవస్థాపకులు స్వాతంత్ర సమ రయోధులు భోగరాజు పట్టాభి సీతారామయ్య శతజయంతి సందర్భంగా శు క్రవారం మచిలీపట్నం జడ్పీ సెంటర్ లో పట్టాభి సీతారామయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి మంజూరు చేసిన 40 కోట్ల రూపాయలు నిరుపయోగం కాకుండా తక్షణమే మచిలీపట్నంలో పట్టాభి స్మారక భవనాన్ని నిర్మించాలని వక్తలు డిమాండ్ చేశారు. బిల్డింగ్ నిర్మాణానికి కార్పొరేషన్ పరంగా అనుమ తులు మంజూరు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవన నిర్మాణ గౌరవ అధ్యక్షులు రామకృష్ణ, డాక్టర్ బృందావనం ధనవంత్రి ఆచార్య, అధ్యక్షులు సోడిశెట్టి బాలాజీ రావు, ఉపాధ్యక్షులు లంకి శెట్టి బాలాజీ, కార్యదర్శి మాదివాడ నరసింహారావు, పుప్పాల ప్రసాద్ వింజమూరి శివరాం వి.ఎస్ సత్యనారాయణ, శర్మ, గంటా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్ర కుటుంబానికి దాతలు సాయం మరువలేనిది



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** జర్నలిస్ట్ కళ్ళేపల్లి చంద్ర కుటుంబానికి దాతల సహకారం మరువలేనిదని అవనిగడ్డ ప్రస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి పుట్టి శ్రీని వాసరావు అన్నారు. చల్లపల్లికి చెందిన సీనియర్ ఎలక్ట్రానిక్ కళ్ళేపల్లి చంద్ర కుమారుడు హాస్టల్ ఫీజు కట్టలేక తనువు చాలించిన విషయం విధితమే. దీనికి దాతలు స్పందించి వారి వారి సహాయ సహకారాలను అందచేస్తు న్నారు. అందులో భాగంగా శుక్రవారం ఇ.ఒ.పి.ఆర్.డి పి శైలజా కుమారి మండల పరిషత్ కార్యాలయంలో అవనిగడ్డ, నాగాయలంక, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ, మండల పరిషత్ సిబ్బంది ఏర్పాటు చేసిన రూ.30 వేల నగదును పుట్టి శ్రీనివాసరావుకు అందచేశారు. నాగాయలంక మండలం నంగ్గేడ్డ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి రూ.2500లు, కోడూరు మండలం ఆంధ్ర ప్రభ జర్నలిస్ట్ కొండవీటి సురేష్ రూ.1000ల నగదును, అవనిగడ్డ 2వ వార్డుకు చెందిన బండ్రెడ్డి రవి రూ.1000లను శ్రీనివాసరావు కు అందచేశారు. దాతలకు అవనిగడ్డ ప్రస్ క్లబ్ తరుపున ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రస్ క్లబ్ సభ్యులు గడ్డిపాటి సుధీర్, అలపర్తి గోపాలకృష్ణ, కోట సుబ్బారావు, కోట యూరిగగారిన్, అవనిగడ్డ, నాగాయలంక, అశ్వరావుపాలెం, భావదేవరపల్లి, కమ్మనమోల, టి కొత్తపా లెం పంచాయితీ కార్యదర్శులు, తోట శ్రీనివాసరావు, పవన్, అవ్వమ్మ, మల్లిఖార్జున, రమణ, విజయ, మండల పరిషత్ సూపరిడెంట్ హతుఉల్లా, సీనియర్, జూనియర్ అసిస్టెంట్‌లు శశి, గోపి పాల్గొన్నారు.

### ఉత్తమ పర్యాటక గ్రామ అవార్డులకు

# దరఖాస్తులు పంపండి

### జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు



**ఎన్‌టిఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ 2024 సంవత్సరానికి ఉత్తమ పర్యాటక గ్రామాలను ఎంపిక చేసి అవార్డులను అంద జేయనున్న దృష్ట్యా జిల్లాలో పర్యాటక గ్రామాల ఎంపికకు దరఖాస్తులు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఉత్తమ పర్యాటక గ్రామలకు సంబంధించి ఆయా గ్రామాలకు సంబంధించిన ఆనాధిగా వస్తున్న వారసత్వ పర్యాటకం, వ్యవసాయ పర్యాటకం, కళాఖండాలు, బాధ్యతాయుత పర్యాటకం, శక్తివంతమైన గ్రామాలు, పర్యాటకల ద్వారా గుర్తింపు పొందిన గ్రామాలు, కమ్యూనిటీ ఆధారితం, వెల్నెస్ రంగాలకు సంబంధించిన ఆయా గ్రామాల నుండి ఉత్తమ పర్యాటక అవార్డుకు దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ధరఖాస్తులను ఙఙఙ.తీఖఝశ్రీ.శీబతీఱంఎ.ద్రశీజ.ఱఅ వెబ్ సైట్లో ఆన్ లైన్ ద్వారా నమోదు చేసుకోవచ్చునన్నారు. స్వీకరించిన ధరఖాస్తులను కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ పరిశీలించి ఉత్తమ పర్యాటక గ్రామ అవార్డులకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఇందులో గ్రామ, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉత్తమ పర్యాటక గ్రామాలుగా పురష్కారాలను అందజేస్తారన్నారు. ఇతర వివరాలకు 7093666022, 9700555116 నెంబర్లను సంప్రదించావచ్చునని కలెక్టర్ డిల్లీరావు ఆ ప్రకటనలో తెలిపారు.

### ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే..



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** అరిసేపల్లిలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ యువ నాయకుడు యూత్ వింగ్ జోనల్ ఇంఛార్జి పేర్ని కృష్ణమూర్తి,వాలిశెట్టి రవిశంకర్, చండిక అజయ్ కుమార్ (ఇంచార్జ్) వైసీపీ నాయకులు, ప్రజలు, కార్యకర్తలు, వాలంటరీ లు పాల్గొన్నారు.

### దాసరి ప్రభుని పరామర్శించిన టీడీపీ నాయకులు



**నందిగామ, నవంబర్ 24, మేజర్ న్యూస్:**బీసీ సంఘం నేత, టిడిపి సీనియర్ నాయకులు దాసరి ఏసుప్రభు ఇటీవల కాలు ఫ్రాక్చర్ కావడం వల్ల ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. శుక్రవారం టిడిపి నాయకులు, బీసీ సంఘం నాయకులు ప్రభుని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వీరంకి వీరస్వామి, వై నూకాలమ్మ, మనబోతుల శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్ఆర్ డిగ్రీ కాలేజీలో విద్యార్థులకు ఎస్సే రైటింగ్ నిర్వహణ



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా. ఎస్ఎస్ఆర్ డిగ్రీ కాలేజీ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థిని విద్యార్థులచే ఎస్సే రైటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ యాజమాన్యం వారు, ఇంఛార్జి ప్రిన్సిపాల్ యం.నాగబాబు, ఎన్. అనిల్ కుమార్, కాలేజీ స్టాఫ్ పాల్గొన్నారు.

# 27,28 తేదీలలో మహాధర్నాను జయప్రదం చేయండి



**గన్నవరం, నవంబర్ 24, మేజర్ న్యూస్ :** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక,కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జాతీయస్థాయిలో సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు ఈనెల 27,28 తేదీలలో విజయవాడ జింఖానా గ్రౌండ్ లో జరిగే మహా ధర్నాజయప్రదం చెయ్యాలని శుక్రవారం గన్నవరంలోని సి.పి.ఐ కార్యాలయంలో కరపత్రాలు అవిష్కరించారు. రాష్ట్ర రైతు సంఘాల సమన్వయ సమితి గన్నవరం శాఖ కార్యవర్గ సమావేశం జిల్లా రైతు సంఘ అధ్యక్షులు ముక్కామల ఉమామహేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ రైతు సంఘాల, ప్రజా సంఘాల, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రైతు సంఘాల సమన్వయ సమితి కార్యవర్గ సభ్యులు,సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్రాల అంశాలైన వ్యవసాయాన్ని,విద్యుత్ శక్తిని తమ ఆధీనంలోకి తీసుకొని వ్యవసాయ మోటార్లకు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లను బిగించటానికి వీలుగా విద్యుత్ బిల్లు 2020ని తీసుకువచ్చిందని దీనికి అనుగుణంగా రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం కేంద్రానికి సాగిలపడి ఉమ్మడి 13 జిల్లాల్లో మొత్తం 20 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు స్మార్ట్ మెంటల్ బిగించడానికి టెండర్లు పిలవటం చాలా దారుణమన్నారు రాష్ట్ర ప్రభుత్వ అసమర్ధత వలన కేంద్రం తీసుకువచ్చిన కృష్ణా జలాల పునఃపంపిణీ గజెట్ అమలయితే శ్రీశైలం ఎగువ భాగాన తెలంగాణ ప్రభుత్వం 255 టీఎంసీలు తో అక్రమంగా నిర్మిస్తున్న ప్రాజెక్టులు సక్రమ ప్రాజెక్టులుగా మారితే, శ్రీశైలం దిగువ భాగాన నాగార్జునసాగర్,. ఈ తీవ్ర పరిస్థితుల దృష్ట్యా కేంద్రం తేచ్చిన ఈ గజెట్ ను రద్దు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సిపిఐ రైతు సంఘం నాయకులు ముక్కమాల ఉమామహేశ్వరావు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు చేటు చేసే నాలుగు లేబర్ కోడ్ లను రద్దుచేసి, కార్మికుల హక్కులు పునరుద్ధరించాలని,ఢిల్లీలో చారిత్రాత్మక కిసాన్ పోరాటం సందర్భంగా అమరులైన రైతు కుటుంబాలకు పరిహారం చెల్లించి, పునరావాసం కల్పించాలని పెండింగ్ లో ఉన్న కేసులు అన్ని ఉపసంహరించాలని, జిల్లా సి.పి.ఎం నాయకులు కళ్ళెం వెంకటేశ్వరరావు తదితరులు మాట్లాడుతూ రైతులు పండించిన ఆహార, వాణిజ్య, ఉద్యాన, సామాజిక, వన పంటలన్నిటికీ సమగ్ర ఉత్పత్తి వ్యయానికి 50% కలిపి ఎం.ఎస్.పీ లను నిర్ణయించి చట్టబద్ధత కల్పించాలని, ఈ కార్యక్రమంలో మండల సి.పి.ఐ నాయకులు సీపీఐ కార్యదర్శి పెద్దు వాసుదేవరావు, పెద్దు వెంకటరత్నం, కాట్రగడ్డ రామచంద్ర జోషి,, బండారు లక్ష్మయ్య, కటేవరపు మోహనరావు, ఎన్. రామ్మోహనరావు, వెంగళ రంగారావు, చాగంటి పాటి వెంకటేశ్వరరావు, వెంగళ శివయ్య, మండల టి.డి.పి నాయకులు బోడపాటి రవికుమార్, జాస్తి వెంకటేశ్వరవు, జాస్తి మురళి, ఆరుమళ్ళ కృష్ణారెడ్డి, మండల సిపిఎం నాయకులు సూరగాని సాంబశివరావు, మిరపా నాగేశ్వరరావు, మల్లంపల్లి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణాజిల్లాలో 7 నియోజకవర్గాలకు ఫారం 6,7,8 అందాయి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** కృష్ణాజిల్లాలో గత నెల అక్టోబర్ 27వ తేదీ నుంచి ఈ నెల 23వ తేదీ వరకు ఏడు నియోజకవర్గాలకు సంబంధించి ఫారం - 6 దరఖాస్తులు 12,777, ఫారం - 7 దరఖాస్తులు 8,137, ఫారం - 8 దరఖాస్తులు 14,438 స్వీకరించినట్లు జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం రాష్ట్ర సచివాలయం ఐదవ బ్లాక్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా 26 జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్లో డ్రాఫ్ట్ పబ్లికేషన్ రోజున పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల స్థితి, ప్రత్యేకంగా 30 రోజులకు పైగా పెండింగ్‌లో ఉన్న ఫారమ్‌లు, ఎస్ఎస్ఆర్- 2024 సమయంలో స్వీకరించిన ఫారమ్‌లు, అనోమలిస్, పెండింగ్, ముసాయిదా జాబితాపై ఓట్ల చేర్పులు, తొలగింపులు, సవరణలు, పెండింగ్ రాజకీయ పార్టీల ఫిర్యాదులు, ఈరోల్‌పై రిపోర్ట్ లు, ఎపిక్ కార్డుల జనరేషన్, పంపిణీ, తదితర అంశాలపై విస్తృతమైన సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కృష్ణాజిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు మాట్లాడుతూ ఫారం-6 లో 4806, ఫారం 7 లో 3744, ఫారం-8 లో 4752 పెండింగ్లో ఉన్నాయని, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్ఓ పెద్ది రోజా, మచిలీపట్నం ఆర్డీవో ఎం. వాణి, ఎలక్షన్ సెల్ కో- ఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ మెండు సురేష్, డిప్యూటీ తాహిసిల్దార్ ఎం.వి. శ్యామనాథ్ తదితర అధికారులు పాల్గొన్నారు.




## రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఆటల పోటీల్లో బాపులపాడు ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రతిభ





**హనుమాన్ జంక్షన్, నవంబర్ 24, మేజర్ న్యూస్ :** ఈనెల 19, 20, 21 తేదీలలో స్టెల్లా కాలేజ్ విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి అంతర్ జిల్లాల స్కూల్ గేమ్స్ అండర్ 19 నెట్ బాల్ బాలుర విభాగంలో కృష్ణాజిల్లా జట్టు ప్రథమ స్థానం, అండర్ 14 నెట్ బాల్ బాలికల విభాగంలో కృష్ణాజిల్లా జట్టు తృతీయ స్థానాన్ని సాధించింది.

అండర్ 19 నెట్ బాల్ బాలుర విభాగంలో బాపులపాడు ఉన్నత పాఠశాల విద్యార్థి షేక్ హనీష్ ప్రథమ స్థానం, అండర్ 14 నెట్ బాల్ బాలికల విభాగంలో నడకుదురు హిమబిందు తృతీయ స్థానాన్ని సాధించిరు. శుక్రవారం వీరిద్దరిని పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ సుంకర సుభాష్ చంద్రబోస్ ప్రత్యేకంగా అభినందించారు. సాఫ్ట్బాల్, బేస్బాల్, నెట్ బాల్ రాష్ట్రస్థాయి ఆటలలో పాల్గొన్న విద్యార్థి విద్యార్థులు కొడాలి దీవెన రాజు, కొండ హరి వెంకట దుర్గాప్రసాద్, వెలివల మారుతి మహేష్, పులవర్తి మహేష్, గెడ్డల బ్యూల, నక్కా కిరాణ్ కుమార్, సిరిగుడి హారిక, షేక్ యాష్మిన్, వీరంకి హర్షిత, కొట్లూరి సంజన, నల్లబోతుల అక్షియా, పిల్లి స్నేహలత లను, పాఠశాల ఫీజికల్ డైరెక్టర్, శిక్షకుడు పామర్తి వెంకటేశ్వరావు లను పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ సుంకర సుభాష్ చంద్రబోస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీవీ నాగేశ్వరావు, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు అభినందించారు.

# పథకాల లబ్ధి జరగాలి




**చిట్టచివరి లబ్ధిదారునికీ పథకాల ఫలాలు అందినప్పుడే వాటి లక్ష్యాలు నెరవేరుతాయి**

**అర్హత ఉన్నా ఇంకా లబ్ధి అందకుండా ఉండిపోయిన వారిని గుర్తించి, ఫలాలు అందించేందుకే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర**

**వికసిత్ భారత్ సంకల్ప యాత్ర జిల్లా పర్యవేక్షకులు మోనాలిసా దాష్**

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, నవంబర్ 24, మేజర్ న్యూస్ :** ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పథకాలు, కార్యక్రమాలు అమలుచేస్తున్నాయని.. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పథకాల ఫలాలు అందినప్పుడే ఆయా పథకాలు, కార్యక్రమాల లక్ష్యాలు నెరవేరుతాయని వికసిత్





భారత్ సంకల్ప యాత్ర జిల్లా పర్యవేక్షకులుగా కేంద్రం నియమించిన ఐఎఎస్ అధికారిణి మోనాలిసా దాష్ అన్నారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్ర జిల్లా పర్యవేక్షకులు మోనాలిసా దాష్ శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాలో ఈ నెల 26వ తేదీన ప్రారంభంకానున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్ర సన్నద్ధతపై కలెక్టర్ ఎస్.డిల్లీరావు, జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, జెడ్పీ సీఈవో జ్యోతిబసు తదితరులతో కలిసి వివిధ శాఖల అధికారులు, ఎంపీడీవోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మోనాలిసా దాష్ మాట్లాడుతూ పేదల జీవన ప్రమాణాలు పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాలు అమలు చేస్తోందని.. ఈ పథకాలు 100 శాతం లబ్ధిదారులకు చేరేలా చేసే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా వికసిత్ భారత్ సంకల్ప యాత్ర మిషన్‌ను ప్రారంభించినట్లు వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు విజయవంతంగా అమలుచేయడంలో కీలకపాత్ర పోషిస్తున్న అధికార యంత్రాంగం సమష్టిగా కృషిచేసి బృంద స్ఫూర్తితో, సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. వివిధ పథకాల ప్రయోజనాలపై అవగాహన కల్పించడం, లబ్ధిదారులు ఇంకా ఎవరైనా మిగిలిపోతే వారికి కూడా పథకాలు అందేలా చేసి చిట్టచివరి లబ్ధిదారుకూ పథకాలను చేరువచేయాలనే లక్ష్యంతో ఈ మిషన్‌ను ప్రారంభించినట్లు వివరించారు. జిల్లాలో మూడు ఇన్ఫర్మేషన్, ఎడ్యుకేషన్, కమ్యూనికేషన్ (ఐఈసీ) వాహనాలు ఈ మొత్తం కార్యక్రమంలో కీలకపాత్ర పోషించనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఈ నెల 26న ప్రారంభంకానున్న కార్యక్రమం రెండు నెలల పాటు జనవరి 26 వరకు గ్రామ పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థల పరిధిలో జరుగుతుందన్నారు. ప్రధానమంత్రి ప్రసంగంతో పాటు ప్రభుత్వ విజయాలకు సంబంధించి ప్రదర్శన ఉంటుందని.. వీటితో పాటు ఇప్పటికే వివిధ పథకాల ద్వారా లబ్ధిపొంది, మెరుగైన ఫలితాలు సాధించిన లబ్ధిదారుల అంతరంగం ఆవిష్కరణ ఉంటుందన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనతో పాటు వివిధ పోటీలు ఉంటాయని వివరించారు. ఆజాదీకా అమృత్ మహోత్సవ్ వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ కార్యక్రమాల్లో సమాజానికి వివిధ మార్గాల ద్వారా సేవలందించిన వ్యక్తులను సత్కరించడం జరిగిందని.. ఇదే విధంగా వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాల్లోనూ స్ఫూర్తిదాయకమైన వ్యక్తులను సత్కరించేందుకు క్షేత్రస్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఏదో ఒక విధంగా సమాజానికి మంచి చేసి వెలుగులోకి రాని వ్యక్తులను సముచితంగా గుర్తించాల్సిన అవసరముందని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రకృతి వ్యవసాయాన్ని అనుసరిస్తున్న రైతులను కూడా కార్యక్రమంలో భాగస్వామ్యం చేయనున్నట్లు తెలిపారు. ఆధార్, ఉజ్వల గ్యాస్ కనెక్షన్ మంజూరు క్యాంపులు కూడా నిర్వహించనున్నట్లు మోనాలిసా దాష్ తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా, దేశంలో ఎక్కడాలేని విధంగా అమలుచేస్తున్న ఫ్యామిలీ డాక్టర్ విధానం గొప్ప విధానమని మోనాలిసా దాష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం గురించి వివరించాల్సిందిగా కోరగా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు రాష్ట్రంలో విజయవంతంగా అమలవుతున్న ఫ్యామిలీ డాక్టర్ విధానంతో పాటు డా. వైఎస్ఆర్ ఆరోగ్య కేంద్రాలు, జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు తదితరాల గురించి వివరించారు.

**వికసిత్ భారత్ సంకల్ప యాత్రకు ప్రత్యేక కమిటీలు: కలెక్టర్ డిల్లీరావు**

ఈ నెల 26న జిల్లాలో ప్రారంభంకానున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లాస్థాయిలో కలెక్టర్ ఛైర్మన్‌గా, జాయింట్ కలెక్టర్ వైస్ ఛైర్మన్‌గా వివిధ శాఖల అధికారులతో కమిటీని ఏర్పాటుచేసినట్లు కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. అదే విధంగా గ్రామస్థాయిలో సర్పంచ్ ఛైర్మన్‌గా 16 మంది సభ్యులతో కమిటీలు ఏర్పాటుచేసినట్లు వెల్లడించారు. ఉత్సవ, స్వాగత, కల్చరల్ కమిటీల ఏర్పాటు జరిగినట్లు తెలిపారు. ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో నోడల్ అధికారులుగా బాధ్యతలు నిర్వర్తించనున్నట్లు వెల్లడించారు. పర్యవేక్షకులు మోనాలిసా దాష్ మిషన్‌ను విజయవంతం చేసేందుకు విలువైన సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. రెండునెలల పాటు జరిగే కార్యక్రమానికి సంబంధించిన రోజువారీ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్లో అప్‌లోడ్ చేయనున్నట్లు వివరించారు. ఖరారు చేసిన రూట్ మ్యాప్ ఆధారంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఐఈసీ వ్యాన్లతో జనజాగృతి, ఇతర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమాలకు సమాంతరంగా జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు కూడా నిర్వహించనున్నట్లు కలెక్టర్ డిల్లీరావు వెల్లడించారు. పర్యవేక్షకులు మోనాలిసా దాష్‌ను కలెక్టర్ డిల్లీరావు అధికారులతో కలిసి సత్కరించారు. సమావేశంలో డీపీవో జయచంద్ర గాంధీ, డీఈవో సీవీ రేణుక, డీఏవో ఎస్.నాగమణెమ్మ, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, గిరిజన సంక్షేమ అధికారి రుక్మాంగదయ్య, ఎల్‌డీఎం కె.ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.



## పట్టాభి సీతారామయ్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** స్వాతంత్ర సమరయోధుడు, ఆంధ్ర బ్యాంకు వ్యవస్థాపకులు భోగరాజు పట్టాభి సీతారామయ్య జయంతిని పురస్కరించుకుని మచిలీపట్నం జడ్పీ సెంటర్ వద్ద భోగరాజు పట్టాభి సీతారామయ్య కాంస్య విగ్రహం వద్ద మాజీ మంత్రి కొల్లు రవీంద్ర పట్టాభి సీతారామయ్య విగ్రహానికి పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూరగడ్డ వేదవ్యాస్, మచిలీపట్నం పార్లమెంట్ జనసేన పార్టీ అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, జనసేన పార్టీ మచిలీపట్నం నియోజకవర్గం ఇంచార్జ్, బండి రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా శ్రీ పాండురంగ స్వామి రథోత్సవము



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : ఆంధ్ర రాష్ట్రంలోఎంతో చరిత్ర కలిగిన కీర పండరీపురం గా పిలవబడుతున్న మన మచిలీపట్నం చిలకలపూడి శ్రీ పాండురంగ స్వామి స్వయంభు గా వెలిసిన స్వామి కార్తీక మాస ఉత్సవాలు సందర్భంగా శుక్రవారం ఉదయం 9-30 నుండి ఎంతో గొప్ప రథోత్సవములో బీజేపీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు పంతం వెంకట గజేంద్ర రావు పాల్గొన్నారు. మచిలీపట్నం పుర వీధుల్లో మేళతాళలు మంగళ వాయిద్యాలు కోలాటాలు బేతాళ నాట్యాలు అనేక కళాకారులతో విన్యాసాలతో అత్యంత వైభవముగా నిర్వహించారు.

## లైన్ల మరమ్మత్తులు వల్ల విద్యుత్ సరఫరా కు అంతరాయం

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** 25/11/2023న విద్యుత్ లైన్ల మరమ్మత్తులు జరుగుతున్న కారణంగా ఉదయం 08.00 గంటల నుండి 10.00 గంటల వరకు రుస్తుం బాధ, రాజా గారి సెంటర్, చమ్మనగిరిపేట ఏరియాలకు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగును అని ఎపిసిపిడిసిఎల్ ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ యం.భాస్కరరావు ఒక ప్రకటనలో తెలిపారు.

# 175 స్థానాలు వైసీపీకే : ఎమ్మెల్సీ అరుణ్ కుమార్



**చందర్లపాడు, నవంబర్ 24, మేజర్ న్యూస్:** చందర్లపాడు గ్రామంలో "వై ఏపీ నీడ్స్ జగన్" కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పాల్గొన్నారు. నాయకుడిపై పూల వర్షం కురిపిస్తూ.భారీ బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు.విజయయాత్ర ను తలపించిన చందర్లపాడు గ్రామ వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో అరుణ్ మాట్లాడుతూ తమ సోదరులపై ప్రజలు చూపిస్తున్న ఆదరాభిమానాలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని తెలిపారు. గ్రామంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని ఎగరవేసి.. అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలు డిస్ ప్లే బోర్డును ఆవిష్కరించారు. రానున్న ఎన్నికల్లో 175 స్థానాలు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయంగా కనిపిస్తుంది.జగనన్న పాలనలో ఏ గ్రామానికి వెళ్లిన అభివృద్ధికి చిహ్నాలుగా రైతు భరోసా కేంద్రాలు.. గ్రామ సచివాలయ భవనాలు.. విలేజ్ హెల్త్ క్లినిక్ లు.. నాడు -నేడు ద్వారా అభివృద్ధి చెందిన పాఠశాలలు.. జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ కుళాయిలు.. ప్రతి ఇంటిలో సంక్షేమ పథకాల లబ్ధిదారులు.. వారి కళ్ళల్లో ఆనందం దర్శనమిస్తున్నాయి.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# మంచినీటి ట్యాంక్ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన





**నందిగామ, నవంబర్ 24, మేజర్ న్యూస్:** పట్టణంలోని అనాసాగరంలో బైపాస్ రోడ్డు సమీపంలో నేషనల్ హైవేస్ నిధులు రూ.1.13 కోట్లతో నూతనంగా నిర్మించనున్న రక్షిత మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణ పనులకు శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సహకారంతో నందిగామ పట్టణ అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. పట్టణంలోని అనాసాగరంలో బైపాస్ రోడ్ సమీపంలోని పాత ఓవర్ హెడ్ ట్యాంక్ స్థానంలో మరొక నూతన ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. గతంలోనే అనాసాగరంలో తాగు నీటి సమస్యను పరిష్కరించడానికి రూ.70 లక్షల నిధులతో ప్రత్యేకంగా పైపు లైన్లు ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. ఈ ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణంతో అనాసాగరంలో తాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కారమవుతుందని తెలిపారు. ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి నేషనల్ హైవేస్ వారితో ప్రత్యేకంగా పలుమార్లు చర్చించామని లక్ష్మీ ఇన్ఫ్రాస్ వారితో ట్యాంక్ నిర్మాణం జరుగుతుందన్నారు. మా నాలుగున్నరేళ్ల పాలనలోనే అనాసాగరం అభివృద్ధి జరిగిందని గత పాలకులు అనాసాగరాన్ని పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. అనాసాగరంలో ఓపెన్ జిమ్, నాడు -నేడు ద్వారా 80 లక్షలతో పాఠశాల అభివృద్ధి, రూ.1.20 కోట్లతో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్, సిసి రోడ్లు డ్రైనేజీలు ఏర్పాటు చేసిన ఘనత వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీదేనని చెప్పారు. త్వరలోనే అనాసాగరానికి మరిన్ని నిధులు కేటాయించి అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జయరాం, ఏఈ ఫణి శ్రీనివాస్, వైస్ చైర్మన్ పాకాలపాటి కిరణ్, పాముల పాటి రమేష్, గుడివాడ సాంబశివరావు, కర్రీ రవీంద్ర, మందా మరియమ్మ, బాపట్ల సాంబయ్య, చాపల మల్లికార్జునరావు, ఓర్సు జ్వాల, విశ్వనాధపల్లి కృపారావు, కోలేటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



## ఎవల్యూషన్ డే ను ప్రతి ఒక్కరు తప్పక జరుపుకోవాలి

### రిటైర్డ్ లెక్చరర్ గాంధీ

**నందివాడ, మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరు ఎవల్యూషన్ డే ను తప్పక జరుపుకోవాలని ఏఎన్ఆర్ కళాశాల రిటైర్డ్ లెక్చరర్ గాంధీ అన్నారు. శుక్రవారం గుడివాడ సుందరయ్య భవనంలో ఎవల్యూషన్ డే ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ చార్లెస్ డార్విన్ ని స్మరిస్తూ నవంబర్ 24 వ తేదీన ఎవల్యూషన్ డే గా ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్నామన్నారు. దీనికి ముఖ్య కారణం 1959వ సంవత్సరంలో బ్రిటిష్ ఎన్విరాన్మెంట్ లిస్ట్ చార్లెస్ డార్విన్ రచించిన ది ఓరిజిన్ ఆఫ్ స్పీసీస్ అనే పుస్తకాన్ని ఆవిష్కరించిన రోజుగా పరిగణించబడిందన్నారు. ఈ పుస్తకంలో మానవ జీవన పరిణామ క్రమం అలాగే జంతువుల పరిణామ క్రమాన్ని దశల వారీగా సహజ సిద్ధమైన పద్ధతిలో తీసుకురావడం జరిగిందన్నారు. ఈ పుస్తకం విద్యార్థులు చదువుకునే పాఠ్యపుస్తకాల్లో ఉండేది. కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న నిరంకుశ తత్వాన్ని మత ఉన్మాదాన్ని విద్యార్థులపై ప్రవళించి పాఠ్యపుస్తకాల్లో చార్లెస్ డార్విన్ సిద్ధాంతాన్ని తొలగించాలన్నారు. దీని ద్వారా విద్యార్థులకు నైతికత విలువలు తొలగిపోయి మత ఉన్మాదం అనే కాషాయపు బీజాన్ని నాటుతున్నారన్నారు. అలాగే సైంటిఫిక్ టెంపర్ ని కూడా పూర్తిగా ఎత్తివేసి విద్యార్థులకు సాంకేతిక విజ్ఞానాన్ని దూరం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఆర్ సి పి రెడ్డి, ప్రజానాట్యమండలి కమిటీ సభ్యులు వెంకటేశ్వరరావు, ఐద్వా పట్టణ కార్యదర్శి పి రజిని, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ పట్టణ కార్యదర్శి ఆర్ కొండ, కెవిపిఎస్ నాయకులు వేసుపోగు ఎస్సయ్య, ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి ఎస్ సమీర్, ఏసుపాదం తదితరులు పాల్గొన్నారు.

### చెవిటి వాడి ముందు శంఖం ఊదిన

## కోడూరు రోడ్డు వేయమని కోరడం ఒక్కటే



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అభివృద్ధి చేయవలసిన రహదారులలో టెంట్ వేసి లోపాలను ఎండగట్టాల్సిన అవసరం ఉందని జిల్లా మాలమహానాడు నాయకులు దోవా గోవర్ధన్ అన్నారు. శుక్రవారం గోవర్ధన్ విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో వేయాల్సినది కోడూరు రోడ్డు ఒక్కటే కాదని, ఏటిమోగ, గణపేశ్వరం, రామకృష్ణాపురం వంటి దిగువ ప్రాంతాల్లో అనేక రోడ్లు ఇంతకంటే దారుణంగా ఉన్నాయన్నారు. కోతల సమయంలో ఎటువంటి ప్రమాధాలు వినవలసి వస్తుందో అని ఆందోళన కల్గిస్తుందని మా బహుజన శ్రామికుల నడ్డి విరుస్తున్న మీ రోడ్లు బాగోతం ఇక సహించేది లేదని, కోడూరు రోడ్డు గురించి రాజకీయ నేతలు, ప్రజలు గత 4 సంవత్సరాలుగా ఎన్ని సార్లు డిమాండ్ చేసిన ఎం.ఎల్.ఎ, ఎం.పి నుండి మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి వరకు దశల వారిగా కాకమ్మ కబుర్లు చెబుతూ కాలాయాపనం చేయడానికి సిగ్గుగా లేదా అన్నారు. రోడ్డు వేయమన్న వారిపై విమర్శలు చేసే సమయం ఆ రోడ్డు నిధులు తేవడానికి కేటాయించి ఉంటే ఈ నియోజకవర్గ ప్రజలకు సంతోషంగా ప్రయాణాలు చేసేవారని పరిపాలన అంటే సమస్యలు ఉన్న చోట నిలబడి పరిష్కరించడం కానీ ఉద్యమాలను అణచివేయడం కాదన్నారు. రానున్న కాలంలో గోతులు పడిన ప్రతి రోడ్డులో టెంట్ లు వేసి ప్రజల ఆవేదన ఈ రాష్ట్రం మొత్తం వినబడేలా చూపిస్తామన్నారు. సైకిల్ తొక్కె వారి దగ్గర నుండి ఆర్.టి.సి డ్రైవర్లు పడుతున్న నరకయాతన పట్టని ప్రభుత్వాని ఎండగట్టి తీరతామని, దివిసీమలో జరిగే ప్రతి రోడ్డు ప్రమాదం ఈ ప్రభుత్వం తప్పిదమే అవుతుందని ఈ సమస్యపై పోరాడటానికి కలిసి వచ్చే ప్రతి ఒక్కరికి జిల్లా మాల మహానాడు స్వాగతం పలుకుతుందన్నారు. మిగులు నిధులతో ఉచితాలు ఇస్తే ఆశిస్తాం కానీ, లక్షల కోట్ల అప్పులతో నడ్డివిరిస్తే మాత్రం సహించేది లేదన్నారు.



## చీకటిని తరిమిన కోటి దిపోత్సవం

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** కోటి దినోత్సవ కాంతులలో లక్ష్మీనారాయుడి దేవాలయం కలకలలాడింది. కార్తీక మాసం ఏకదశిని పురస్కరించుకుని ఆలయ చైర్మన్ పోతరాజు భాస్కరరావు ఆద్వర్యంలో గురువారం ఏకాదశి పర్వదినం రోజున నిర్వహించాల్సిన కార్యక్రమంలో వర్షం కారణంగా నిర్వహించలేక శుక్రవారం ద్వాదశి గడియల్లో నిర్వహించారు. కోటి దిపోత్సవ కార్యక్రమంలో ఒకొక్క భక్తుడు 365 పత్తి ఒత్తులతో ఆవు నెయ్యితో 1160 మంది భక్తులు నిర్వహించేలా ఆలయ కమిటీ ఏర్పాటు చేయడంతో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి కోటి దిపోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా దేవాలయాన్ని రంగు రంగుల విద్యుత్ దీపాలతో కళ్ళు మిరమిట్లు గొలిపేలా సుందరంగా అలంకరించారు.

## కేశినేని నానికి నిధులు కేటాయించాలని ఎంపీకి వినతి



**నందిగామ, నవంబర్ 24, మేజర్ న్యూస్:** కేశినేని భవన్‌లో చందర్లపాడు మండల నాయకులు పార్లమెంట్ సభ్యులు కేసినేని నాని కి వినతిపత్రం చేశారు. కాంద్రపాడు, కొనాయపాలెం మధ్య ఉన్న రోడ్డు చాలా అధ్వానంగా ఉండడంతో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసిరెడ్డి ప్రసాద్, కమతం నర్సిరెడ్డి లు వినతి పత్రం అందేశారు. కేశినేని నాని సానుకూలంగా స్పందించి నిధులు కేటాయిస్తానని తెలిపారన్నారు.

## బాబు షూరిటి భవిష్యత్తు గ్యారంటీ



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** వాటర్ వెరిఫికేషన్, బాబు షూరిటి భవిష్యత్తు గ్యారంటీ అనే కార్యక్ర మం శుక్రవారం 1వ డివిజన్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి జనసేన టీడీపీ సభ్యులు వంపుగడవల చౌదరి ఉమ్మడి కృష్ణా జిల్లా ఉపాధ్యక్షులు,, సాతులూరి నాంచారయ్య మాజీ కోషన్స్ సభ్యులు, ఒకటో డివిజన్ టీడీపీ అధ్యక్షులు జగన్ మోహన్ రావు, టీడీపీ నాయకులు లుక్క నాంచారయ్య పాల్గొన్నారు.

# దేశానికే ఆదర్శంగా జగనన్న పాలన నిలవాలి



**నందివాడ, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌కి జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమం నందివాడ ఎంపీపీ పేయ్యల ఆదాం, మండల సచివాలయాల కన్వీనర్ దేశిరెడ్డి రామ్మోహన్ రెడ్డి,సర్పంచ్ తెన్నేటి విజయ్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో పుట్టగుంట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా యంపిపీ ఆదాం మాట్లాడుతూ పుట్టగుంట సచివాలయం పరిధిలో ప్రత్యక్ష,పరోక్ష నగదు బదిలీల ద్వారా 4320 మంది లబ్ధిదారులకు 11 కోట్ల 89 లక్షల రూపాయల ప్రయోజనం చేకూరిందనన్నారు. అభివృద్ధి కార్యక్రమాల ద్వారా మరొక 1 కోటి 40 లక్షలు రూపాయల లబ్ధి చేకూరిందని ఎంపీపీ ఆదాం తెలియజేశారు. అనంతరం 20 మందికి ఇళ్ల పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ సీపీ నాయకులు కందుల నాగరాజు పుట్టగుంట సర్పంచ్ తెన్నేటి విజయ్ భాస్కర్ రెడ్డి, ఒద్దులమేరక సర్పంచ్ తోట గోపాలకృష్ణ, వైసీపీ నాయకులు గూడపాటి వెంకటేశ్వరరావు, సచివాలయం కన్వీనర్ కాజా రంగారావు,, మండలంలో గల వివిధ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు మండల అధికారులు, ఎంపిడిఓ వివిఎస్‌నాగేశ్వరరావు, ఎమ్మార్వో భావన్నారాయణ,పుట్టగుంట పంచాయతీ సెక్రటరీ కె.రామ్మోహన్ రావు, సచివాలయం సిబ్బంది, పంచాయతి సిబ్బంది,రెవెన్యూ సిబ్బంది,గృహ సారథులు, గ్రామ వాలంటీర్స్, వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



17వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999